"ఆదివారమంతా మాంచి క్రికెట్ మ్యాచ్ చూడడంలో గడిస్తే సోమవారం పొద్దున్న ఎలా ఉంటుంది?"

ప్రస్తుతం అదే మా స్టాఫ్ రూం పరిస్థితి. క్రికెట్ కబుర్లు ఖతం కావట్లేదు. టైం మాకోసం ఆగదుగా. ఫస్టవర్ స్టార్టయ్యిందన్న సూచనగా బెల్ మ్రోగింది. హడావుడిగా రిజిస్టర్స్, చాక్‌పీసెస్ డస్టర్ సరిచూసుకుంటూ, ఆగకుండా సాగుతున్న సంభాషణలకీ విశ్లేషణలకీ లంచ్ బ్రేక్‌వరకు 'షార్ట్‌బ్రేక్' అనౌన్స్ చేసి క్లాస్‌రూంల వైపుకి దారితీశాం.



కంటిన్యూటీ కలిసి వచ్చేటట్లు, క్లాస్‌రూంలోకి వెళ్ళేసరికి అవ్వే ముచ్చట్లు. అమ్మాయిలు క్లాస్ వినే మూడ్‌లో లేరు. లెక్చరర్ వచ్చిన విషయమే గమనించినట్టు లేరు.

'సైలెన్స్ గర్ల్స్! ఈజిట్ ది వే టు బిహేవ్ బీయింగ్ సోకాల్డ్ ఇంటర్ మీడియేట్ స్టూడెంట్స్. అయ్ డోంట్‌నో వాట్ సార్ట్ ఆఫ్ డిసిప్లిన్ యు హేడ్ లెర్న్డ ఇన్ యువర్ స్కూల్..."

పోషించవలసిన పాత్రలోకి ప్రవేశిస్తూ గొంతు ఖంగుమనిపించాను. ఒక్కసారి అందరూ అలర్ట్ అయ్యారు. మరి వాళ్ళని లెసన్ వినడానికి ప్రిపేర్ చెయ్యాలిగా. అందుకే మరి రెండుమూడా వాగ్బా

# ది సెకండ్ ఇన్నింగ్స్

**- టి.వి.జానకి**

ణాలు సంధించాను. అంతే! అల్లరి సద్దుమణిగింది.

ముందు సీట్లలో ఉండే సిన్సియర్ తెలివైన అమ్మాయిల్లో పశ్చాత్తాప భావంతో కూడిన అటెన్షన్, మూడునాలుగు వరసల్లో కూర్చునే చాలా తెలివైన చురుకైన కేర్‌ఫ్రీ టైమ్ అమ్మాయిల కళ్ళల్లో దాగని అల్లరి మెరుపులు, అటూఇటూ చూసుకుంటూ ఇచ్చే చిరునవ్వుల సంకేతాలు తెచ్చిపెట్టుకున్న అటెన్షన్. ఆ వెనక కూర్చున్న బిలో యావరేజ్, డల్ స్టూడెంట్స్ ఫేసెస్‌లో తొంగిచూస్తున్న విసుగు. అబ్బ! మొదలయ్యిందిరా సుత్తి అనే ఎక్స్‌ప్రెషన్. ఇంకా మిగిలిన ఓ అంటే ఢం రాని రెండు, మూడు ముఖాల్లో యాజ్‌యూజ్‌వల్ నో ఫీలింగ్స్.

అన్ని జతల కళ్ళల్లోకి అన్నిభావాలనీ గీతాచార్యుడు చెప్పిన స్థితప్రజ్ఞుని మాదిరి సమభావంతో స్వీకరిస్తూ పాఠం మొదలుపెట్టాను. తప్పదు, సిలబస్ కవరేజిలో వారం వెనకబడ్డాను. యూనిట్ టెస్ట్‌లవరకు 'వినియోగం' ఛాప్టర్ కంప్లీట్ చేసి, రివిజన్ కూడా చెయ్యాలి.

శనివారం 'క్రమక్షీణ ప్రయోజన సూత్రం'చెప్తూ ఆపాను. ఏ వస్తువునైనా క్రమం తప్పకుండా వినియోగిస్తూ ఉంటే దానివలన కలిగే సంతృప్తి తగ్గుతూ ఉంటుంది. ఇది సూత్రం. ఇప్పుడు దాని మినహాయింపులు చెప్పాలి.

'ఎంత ఉపయోగించినా విసుగు పుట్టని వస్తువుల పేర్లు చెప్పండి". 'క్రికెట్'- మూడో బెంచీనుండి ఆన్సర్ దూసుకువచ్చింది. ఇచ్చినమ్మాయి శ్రావణి. వెరీనాటీ గర్ల్. నేను క్రికెట్ ఫాన్‌ని అని తెల్సుకాబట్టే ఆ ఆన్సర్.

"ఆఫ్‌కోర్స్! గుడ్ క్రికెట్ ఎప్పుడూ విసుగు పుట్టించదు!" అన్నాను నేను. అవును నేను మాత్రం వెనక్కి ఎందుకు తగ్గాలి.

'మైగాడ్! యు మీన్ ఈవెన్ దోస్ టెస్ట్ మ్యాచెస్ మామ్!' ఆశ్చర్యాన్ని అవసరమైన దానికన్నా ఎక్కువగా పలికించింది సుధ. శ్రావణి వెనక బెంచీలో కూర్చుంటుంది. చదువులో ఇద్దరికీ పోటీ. క్లాస్ డిస్టర్బ్ చెయ్యడంలో మాత్రం కలిసికట్టుగా ఉంటారు. చాలా చురుకైన వాళ్ళు. విషయాన్ని అర్థంచేసుకోవడంలో, రెస్పాండ్ అవడంలో మిగిలిన వాళ్ళకు పట్టే టైంలో నాలుగోవంతు చాలు వాళ్ళకి. చాలామంది ఆర్ట్స్ స్టూడెంట్స్ లాగా కాకుండా ఛాయిస్‌తో ఆర్ట్స్ గ్రూప్ తీసుకున్న స్టూడెంట్స్.

"అవును మేమ్! సుధా సేస్ టెస్ట్‌మ్యాచెస్ ఆర్ సో బోరింగ్. జీవితాన్ని మందకొడిగా గడిపే పాత తరం వాళ్ళకి తప్ప, ఈ స్పీడ్ జెనరేషన్‌కి చెందిన మాలాంటి వాళ్ళకి అవ్వి సూటబుల్ కాదంటుంది. అందులో సుధకి అన్నీ స్పీడుగా జరగాలి". స్పీడు అన్న పదాన్ని స్పెషల్‌గా ఉచ్చరిస్తూ అంది శ్రావణి.

అమ్మో! ఈ పిల్లలు సామాన్యులు కాదు. పట్టుదలగా నేను లెసన్ చెప్తున్నానని వాళ్ళకి తెలుసు. అందుకే ఏదో విధంగా నన్ను డీవియేట్ చేద్దామని చూస్తున్నారు.

'స్పీడు' అన్న పదాన్ని ఎందుకు శ్రావణి స్పెషల్‌గా అందో నాకు తెలుసు. సుధ చదువులోనే కాదు చాలా విషయాల్లో ఫార్వర్డ్‌గా ఉందని అందరూ అనుకోవడమే కాదు. నేను కళ్ళతో చూశాను కూడా. ఎప్పుడో ఇన్‌డైరెక్ట్‌గా తనని హెచ్చరించాలి అనుకుంటాను. కానీ సందర్భం రావడం లేదు.

సరే! ఇప్పటి నా పరిస్థితి వేరు. క్లాసు చెప్పి తీరాలి అందుకే వాళ్ళ మాటలు అర్థంకానట్లు బ్లాంక్‌గా ఒక ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి, కంటిన్యూ చేశాను. ఇంకా ఐదు నిముషాలలో క్లాసు అయిపోతుందనగా సుధ వైపు తిరిగి అన్నాను ఏం సుధా? నీకు కావల్సిన స్పీడుకి నిన్నటి మ్యాచ్ సరిపోయి ఉంటుంది కదా!

"యస్ మామ్! కానీ మీరు చెప్పండి ఐదురోజులు జీడి పాకంలాగా సాగి చివరికి ఏ రిజల్టూ తేలకుండా డ్రాగా ముగిసే టెస్ట్ మాచెస్ అంటే మీకెందుకు ఇష్టం మామ్!"

"బికాజ్ ఇఫ్ క్రికెట్ రిప్రెజెంట్స్ లైఫ్, చాలా సార్లు లైఫ్‌లో పెద్దపెద్ద గెలుపు ఓటములు ఏవీ ఉండవు. అవ్వి డ్రా మాచెస్ లాగానే ఉంటాయి. కానీ అందులో చూడవలసింది ది ప్లే ఆఫ్ ది ఇండివిడ్యువల్ ప్లేయర్. పరిస్థితులు ఎదురుతిరిగినప్పుడు కూడా కన్సిస్టెంట్‌గా బ్యాటింగ్ చేస్తున్నపుడే ప్లేయర్ స్టామినా తెలుస్తుంది.

"మై గాడ్! నవ్వేడేస్ హూహేజ్ దట్‌మచ్ ఆఫ్ పేషెన్స్ ఆఫ్ ఎంజాయింగ్ ఇండివిడ్యువల్స్" టెక్నిక్ అండ్ స్టామినా!

అందులో రెండు రెండు ఇన్నింగ్సులు" కళ్ళు పెద్దవి చేసి అంటోంది సుధ.

"కానీ రెండు ఇన్నింగులు ఆడడంవలన చాలా ఉపయోగం తెలుసా. ఫస్ట్ టైం జరిగే తప్పుల నుండి మనం చాలా నేర్చుకుంటాం. సరియైన వ్యూహాన్ని ఏర్పరుచుకుంటాం. ఏం చెయ్యాలో, ఏం చెయ్యకూడదో ఒక స్పష్టమైన అవగాహనకు వస్తాం. ఆ అనుభవంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాం. యు నో ది సెకండ్ ఇన్నింగ్స్ ఆల్వేస్ స్టార్ట్స్ విత్ విజ్‌డం" అన్నాను నేను. "అందుకే ఎప్పుడైనా, ఏ టీంకి అయినా రెండు ఇన్నింగ్స్‌లో ఆడే ఛాన్స్ ఇవ్వాలి.



ఇంటి వైద్యం

★ త్రిఫలా ఆమలకీ (ఉసిరి) హరీతకీ (కరక్కాయ) విభీతకి (తానికాయ)లను మరియు త్రికటు (పిప్పళి, మిరియాలు, శొంఠి) చూర్ణాలను సమంగా కలిపి పాలలో వేసి చక్కగా కాచి 100మి.లీ. ఉదయం- సాయంత్రం ఇస్తే పొట్టలో నీరు చేరదు.

అప్పుడు తేలే ఫలితమే కరక్టు నా ఉద్దేశ్యంలో" అంటూ క్లాస్ బయటికి వచ్చాను.

ఓ మామ్! దె ఆర్ సో బోరింగ్ అని వెనకనుండి సుధ గొంతు వినిపిస్తోంది.

❊ ❊ ❊

కాలం గడుస్తోంది. శ్రావణి బ్యాచ్‌వాళ్ళు ఇంటర్ కంప్లీట్ చేసి మా కాలేజ్‌కి అనుబంధంగా అదే ప్రెమిసెస్‌లో నడిచే డిగ్రీ కాలేజ్‌లో చేరారు. డిగ్రీ సెకండియర్‌లోకి వచ్చారు. నేను ప్రస్తుతం వాళ్ళ క్లాస్‌కి వెళ్ళడం లేదు, కాబట్టి నాతో ఏ ఇన్హిబిషన్స్ లేని స్నేహాన్ని వాళ్ళు కంటిన్యూ చేస్తున్నారు. ఒక రకంగా ఆఫ్ ది క్లాసురూం ఫ్రెండ్‌షిప్ చాలా బాగుంటుంది. చదువులో వచ్చే సమస్యల గురించీ, కెరీర్ ప్లానింగ్ గురించేకాక వాళ్ళ జీవితంలోని అన్ని విషయాల గురించి వాళ్ళు నాతో షేర్ చేసుకుంటారు. సుధ తన ఫ్రెండ్‌తో పరిచయాన్ని గురించి కూడా రెండు మూడుసార్లు నా దగ్గర ప్రస్తావించింది. అటువంటప్పుడు ఏం చెయ్యాలో తెలియని పరిస్థితి నాది. ఆ వయస్సులో ప్రేమ 'అన్‌నాచురల్' కాకపోవచ్చు కాని 'అన్ డిజైరబుల్'. అప్పటి ఫీలింగ్స్‌కీ, ఆ భావోద్వేగాలలోపడి తీసుకునే నిర్ణయాలకీ ఏం పరిణితి ఉంటుందని? ఇంతకుముందు కాలంలో అయితే ఇటువంటి విషయాలు పెద్దవాళ్ళ ముందు బయటపడడం సిగ్గుపడవలసిన, భయపడవలసిన విషయంగా పరిగణించేవారు. కానీ ఇప్పటి జెనరేషన్ వేరు. వాళ్ళు అది ఒక గర్వపడవలసిన విషయంగా భావిస్తున్నారు. అప్పటికీ నేను రెండుమూడుసార్లు అన్నాను. "సుధా! ప్రస్తుతం ఇది చదువు గురించీ, కెరీర్ గురించే మాత్రమే ఆలోచించవలసిన సమయం. ఓన్లీ ఆఫ్టర్ ట్వెంటీఫోర్ ఆర్ ట్వెంటీ ఫైవ్ బెటర్ యు థింక్ అబౌట్ దీస్ మాటర్స్"అని. అయితే ఆ విషయాన్ని సుధ తేలిగ్గా కొట్టిపడేసింది. "నో మామ్! విఆర్ నాటెటాల్ ఇన్ యాన్ అర్జెన్సీ టు గెట్ మారీడ్. దటీజ్ ఓన్లీ ఆఫ్టర్ ఫైవ్ ఇయర్స్. తను ఎం.టెక్. నేను ఎం.బి.యే కంప్లీట్ చేయాలి. ఈ లోపల మేము ఫ్రెండ్లీగా మాట్లాడుకుంటే, ఎమోషన్స్ షేర్ చేసుకుంటే ఎవరికి మాత్రం ఎందుకు ప్రాబ్లం ఉండాలి? ఏం, మీ కాలంలో మాత్రం పుట్టగానే అత్తకొడుకులతో, మేనమామలతో వరసలు కలిపేవారు కాదా!"అన్న ఆ అమ్మాయి స్టేట్‌మెంట్ నా నోరు నొక్కేసింది. అంతకుమించి ముందుకు పోవడానికి నా లిమిట్స్ నాకు అడ్డువచ్చాయి.

❊ ❊ ❊

వారంరోజుల తిరుపతి ట్రిప్ ముగించుకుని అప్పుడే వచ్చాను కాలేజీకి. నేను రిటర్న్ జర్నీలో ఉన్నప్పుడు శ్రావణినుండి రెండుమూడుసార్లు నా సెల్‌కి కాల్ వచ్చింది. కానీ, సిగ్నల్స్ సరిగ్గాలేవు, తను ఏదో చెప్పుకుంటూ పోతోంది వినబడటంలేదు. ఈవారం రోజులలో జరిగిన విషయాలన్నీ ఏకరువు పెడుతున్నట్లు అనిపించింది. రొటీన్ ఆఁఊఁ, లాంటి సమాధానాలు ఇచ్చి ఫోన్ కట్ చేశాను.

మరుసటిరోజు పొద్దున్నే హడావిడిగా క్లాస్‌కి వెళ్ళాను. కాలేజ్ ఎంట్రన్స్ దగ్గర శ్రావణి వాళ్ళ గ్రూప్ నిల్చుని మాట్లాడుకుంటూ కనిపించారు. విషాదంగా ఉంది తన ఫేస్. నన్ను చూడగానే పరిగెత్తుకొని రాబోయింది. కానీ, వాచీ చూసుకుంటూ తొందరగా వెళ్తున్న నన్నుచూసి ఏమనుకుందో ఏమో. ఆగిపోయింది.

పీరియడ్ స్టార్టయ్యి పదిహేను నిమిషాల లోపే నోటీసు వచ్చింది. చదివాక నోటమాట రాకపోవడం నావంతైంది.

"ఆల్ ది స్టూడెంట్స్ ఆర్ ఆస్క్‌డ్ టుగెదర్ ఎట్ ది ఆడిటోరియం టు ఎటండ్ ది కండోలెన్స్ మీటింగ్ కండక్టడ్ ఆన్ అకౌంట్ ఆఫ్ ది సాడ్ డిమైజ్ ఆఫ్ కె.సుధ సెకండ్ ఇయర్ బి.కాం(కం). క్లాస్‌వర్క్ ఈజ్ సస్పెండెడ్ ఫర్ టుడే."



**ఏముంది మేడం... మొదట్లో తను ప్రేమించకపోతే చచ్చిపోతానని బెదిరించాడు. ఒకసారి చాకుతో చెయ్యి కూడా కోసుకున్నాడు. అది చూసి ఈ పిచ్చిది లవ్‌లో పడింది. ఈ విషయాలన్నీ నాతోనే షేర్ చేసుకునేది. మీరు ఇన్ డైరెక్టుగా తనను హెచ్చరించిన విషయం కూడా నాకు చెప్పింది.**

అక్షరాల వెంట కళ్ళు సాగుతున్నాయి. కానీ మనసు నిశ్చేష్టంగా అయింది. నోటీసు పైకి చదవడం కూడా మర్చిపోయి, సంతకం పెట్టి కుర్చీలో కూలబడిపోయాను. స్టూడెంట్స్ ఏవేవో విషయాలు కలగాపులగంగా కలిపి చెప్తున్నారు.

ఆత్మహత్య... ఎఫయిర్... మేడం పెట్ స్టూడెంట్ లాంటి పదాలేవో వినిపిస్తున్నాయి. ఏమీ అర్థంకావట్లేదు. క్లాసు సస్పెండ్ అయింది కాబట్టి, స్టాఫ్ రూంకు వెళ్ళి శ్రావణికి మెసేజ్ పంపించాను వచ్చి కలవమని.

"నేను మీ మొబైల్‌కి కాల్ చేశాను కదా! మేమ్" అంటోంది శ్రావణి.

మనసులో బాధ, ఆలోచనలు, ప్రశ్నలు ఎలా చిక్కుబడి పోయాయంటే అసలు ఆ టైంలో ఏం మాట్లాడాలో, ఎలా మొదలుపెట్టాలో అసలు నేను ఏ సందేహాలు నివృత్తి చేసుకోవాలనుకుంటున్నానో నాకే అర్థం కాలేదు.

"అసలు బతకడానికి ఒక్క కారణం కూడా కనిపించనంతగా ఆమెను కార్నర్ చేసిన సమస్యలు ఏమిటి?"

శ్రావణికి నా పరిస్థితి అర్థం అయినట్లుంది. ప్రశ్నకు సమాధానంగా జరిగింది చెప్పడం మొదలుపెట్టింది.

"ఏముంది మేడం... మొదట్లో తను ప్రేమించకపోతే చచ్చిపోతానని బెదిరించాడు. ఒకసారి చాకుతో చెయ్యి కూడా కోసుకున్నాడు. అది చూసి ఈ పిచ్చిది లవ్‌లో పడింది. ఈ విషయాలన్నీ నాతోనే షేర్ చేసుకునేది. మీరు ఇన్ డైరెక్టుగా తనను హెచ్చరించిన విషయం కూడా నాకు చెప్పింది. కానీ, ప్రేమించబడడం ఒక అదృష్టం అది మేడంకు తెలియదు. నేను ప్రేమలో, జీవితంలో కూడా సక్సెస్ అని నిరూపిస్తాను అనేది.

కానీ, నెమ్మదిగా అతను దానికి టర్న్డ్ డిక్టేట్ చెయ్యడం స్టార్ట్‌చేశాడు. వేసుకునే బట్టలు, యాక్సెసరీస్ గురించి కూడా కామెంట్ చేసేవాడు. మీకు తెల్సు కదా షి వజ్ వెరీకూల్ అండ్ కంఫర్టబుల్ ఇన్ జీన్స్ అండ్ కుర్తీస్. కానీ అతనికి నచ్చేవి కాదు. ఏమంటే నీ మీద ఉన్న ప్రేమవలన నాకు పొసెసివ్‌నెస్ పెరుగుతోందని అనేవాడట. ఒకవైపు అతనన్న మాటలకు ముడుచుకుపోయేది మరొకవైపు తన డ్రెస్సింగ్ స్టైల్‌తోసహా అన్నీ మార్చుకునేది దాని ఫ్రెండ్స్ విషయాల్లో కూడా కామెంట్స్ చేసేవాడు.

ఎంబియే చేయాలన్నది దాని కోరిక. అది అతనికి ఇష్టంలేదు. తనకి వైఫ్ ఉద్యోగం చేయాలనే కోరికలేదనీ అందువలన ప్రొఫెషనల్ కోర్స్ చదవడానికి అది కష్టపడక్కరలేదనీ అన్నాడట. దానికి ఇది ఒప్పుకోలేదు. దెన్ హీ స్టార్టెడ్ స్పీకింగ్ ఇన్ అనదర్ వాయిస్. ఇదిలా ఉండగా వీళ్ళ విషయం వాళ్ళవాళ్ళకి తెలిసిందట. వాళ్ళ మదర్ సూయిసైడ్ చేసుకుంటానని బెదిరించిందట. వీటన్నింటితో అతను చికాకు పడి అదంతా సుధమీద ప్రదర్శించాడట. ఈ ప్రేమలో నాకన్నీ చిక్కులే. నీవల్ల నాకొక్క క్షణం మనశ్శాంతి లేదు అన్నాడట. సుధ నాదగ్గరకొచ్చి ఏడ్చింది. వాళ్ళ మదర్ కేవలం బెదిరించింది. కానీ చేసి చూపించే గట్స్ నాకు ఉన్నాయి అంది. "విని నేను ఓదార్చి పంపించాను కానీ నిజంగా అన్నంత పని చేస్తుందన్న ఆలోచన నాకు అస్సలు రాలేదు" బావురుమంది శ్రావణి.

ఏవిటిఁది? ఇంతకుముందు కూడా 'పెళ్ళయ్యాక మొగుడు చదవనివ్వలేదు'. "భర్తకు ఇష్టంలేదని గోరింటాకు పెట్టుకోవడం మానేసింది.". "పాపం! వాళ్ళాయనకు పాట పాడడం ఇష్టంలేదట" లాంటి మాటలు వినిపించేవి. అది వేరు. పూర్తి వ్యక్తిగత, సామాజిక బాధ్యతతో కలిసిన భార్యభర్తల్లో ఒకళ్ళు అని అన్నా, పడ్డా మళ్ళీ తిప్పుకునే ఛాన్స్ ఉంది. కానీ, ఏ సామాజిక బాధ్యత లేని బంధంలోకూడా డామినేషనా?

"నవ్వేడేస్ హూ హాజ్ దట్‌మచ్ పేషెన్స్ ఆఫ్ ఎంజాయింగ్ ఏ స్లోమ్యాచ్" అన్న సుధ గుర్తొస్తోంది.

నిజమే! సుధకు గెలుపో ఓటమో తేల్చిపారేసే వన్‌డే ఇంటర్నేషనల్ లాంటిది జీవితం. పరిస్థితులు ఎదురు తిరిగినప్పుడు అనుకోని దెబ్బ తీసినపుడు తనని తాను నిలువరించుకొని ఏదోవిధంగా క్రీజ్‌లో నిలబడడం తనకు ఇష్టం లేదు. ఆ ఓర్పే ఉండి ఉంటే, ఈ నిరాశానిస్పృహలను తట్టుకుంటూ కొంతకాలం గెటాన్ అవ్వగలిగితే, జరిగిన విషయాన్ని ఒక చేదు అనుభవంగా స్వీకరించి కొంత విజ్‌డంని పెంచుకోగలిగితే... ఏమో! పరిస్థితులు ఎలా మారేవో! తన అర్హతలకి ఎటువంటి అందలాలు ఎక్కేదో. అనుభవం ఇచ్చిన మెచ్యూరిటీతో తను తీసుకునే నెక్స్ట్ స్టెప్ ఎలా ఉండేదో! కొంతకాలం తర్వాత ఈ చిన్ననాటి ప్రేమ జ్ఞాపకాలని ఒక 'ఇన్‌ఫాట్యుయేషన్' అనుకొని నవ్వుకునేదేమో! ఎందుకు? ఎందుకు తను తన తొలి ఇన్నింగ్స్‌కి రిపేరు చేసుకునే అవకాశాన్ని జారవిడుచుకుంది? వై కుడ్ నాట్ షి రియలైజ్ దట్ ది సెకండ్ ఇన్నింగ్స్ ఆల్వేస్ బిగిన్స్ విత్ విజ్‌డం.

★

రచయిత్రి చిరునామా:
టి.వి.జానకి,
డి-3, పద్మావతి అపార్ట్‌మెంట్స్,
రోడ్ నెం.4, గ్రీన్‌హిల్స్ కాలనీ,
సరూర్‌నగర్, హైదరాబాద్

★ అణుతైలము లేదా షట్‌బిందు తైలము- 2-4 చుక్కలు రోజుకు 3సార్లు ముక్కులోవేస్తే జలుబుతో వచ్చే తలనొప్పి తగ్గుతుంది.